ఎమ్మెల్సీ 'సిరికొండ' జన్మదిన వేడుకలు

కృష్ణకాలనీ : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న సిరికొండ ప్రశాంత్

- కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ
- సంబురాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కృష్ణకాలనీ, అక్టోబర్ 13 : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిరికొండ మధుసూదనాచారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు ప్రశాంత్ అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల స్తూపానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పైడిపెల్లి రమేశ్, రాంపూర్ సర్పంచ్ తాటి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ముంజాల రవీందర్, చల్లూరి సమ్మయ్య, పుట్ట రవీందర్ యాదవ్, శ్రీరాములు, షేక్ ఖలీద్, బండారి రవి, కత్తి సంపత్, బీ అశోక్, రంజిత్, పూర్ణ, శ్రీనివాస్, అనిల్, వినోద్, వంశీ, సంతోష్, శివ, తాటి నాగరాజు, సూర రాజేశ్, వెంకట్, కొడారి రాజేందర్, తాళ్ల శ్రీనివాస్, రేవంత్ పాల్గొన్నారు.

టేకుమట్ల, చిట్యాలలో..

టేకుమట్ల/చిట్యాల, అక్టోబర్13 : ఎమ్మెల్సీ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను టేకుమట్ల, చిట్యాల మండల కేంద్రాలతో పాటు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం చిట్యాల సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, వైస్ ఎంపీపీ పీ ఐలయ్య, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, దొడ్ల కోటి, తోట సాగర్, రాకేశ్, రజినీకుమార్, కిరణ్, రాంబాబు, గందం సారయ్య, స్వామిరావు, నేరెళ్ల శ్రీను, సురేశ్, హరీశ్, చిట్యాల మండల అధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కే సాయిలు, జిల్లా నాయకుడు చింతల రమేశ్, యుగంధర్, కిరణ్, శ్రీకాంత్, సతీష్, హరికృష్ణ, అశోక్ పాల్గొన్నారు.

మొగుళ్లపల్లిలో..

మొగుళ్లపల్లి : మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత, పున్నం చందర్‌రావు ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ చైర్మన్ కొడారి రమేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జడ్పీటీసీ జోరుక సదయ్య, ఎంపీపీ యార సుజాత సంజీవరెడ్డి, సొసైటీ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు చదువు అన్నారెడ్డి, డీ రమేశ్, గాలి చంద్రమౌళి, బక్కిరెడ్డి పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ నాయకుడు మామిడి నరసింహాస్వామి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ సిరికొండ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మధుసూదనాచారి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర యూత్ నాయకుడు ప్రశాంత్ ముఖ్య అతిథిగా హాజరై బీఆర్ఎస్ నాయకులతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే చెల్పూర్‌లో సిరికొండ అభిమానులు వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, భూపాలపల్లి ఏఎంసీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసంహారావు, పీఏఈసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, ఎంపీటీసీ శివశంకర్ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతే కరుణాకర్‌రెడ్డి, నాయకులు బీ కుమార స్వామి, మాజీ ఎంపీపీ నారాయణ గౌడ్, సాయి లు, జన్నయ్య, సమ్మయ్య, చాంద్‌పాషా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఈఈఐ డైరెక్టర్ జగన్మోహన్‌రెడ్డి

పోలారంలో రైతు అవగాహన సదస్సు

మహాముత్తారం, అక్టోబర్13: మండలంలోని పోలారం గ్రామంలోని రైతులకు ఎక్స్‌టెన్షన్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ హైదరాబాద్, ఎవర్ గ్రీన్ ఎనార్జి ఎంటర్‌ప్రైజెస్, నాబార్డ్ వారి సహకారంతో డిజిటల్ సేవల ద్వారా శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. రైతు సంఘాలను ఏర్పాటు చేయడం, మట్టి నమునాల పరీక్ష, వాతావరణ, వ్యవసాయ సూచనలు, రైతు శిక్షణ కార్యక్రమం, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలో చర్చించడం, డ్రోన్‌ల వినియోగం, మార్కెటింగ్ సమాచారం, విస్తరణ మొదలైన సేవలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈఈఐ హైదరాబాద్ డైరెక్టర్ ఎం జగన్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ శిరీష, ఈఈఈ ఐపిల్ ప్రసాద్‌రావు, డీఏవో విజయ్‌భాస్కర్, టీఏఏటీటీసీ కో ఆర్డినేటర్ బీ దిలిప్‌కుమార్, నాబార్డ్ ఏజీఎం చంద్రశేఖర్, శాస్త్రవేత్త విశ్వతేజ, పశు సంవర్ధక శాఖ ఏవోఏ శ్రీదేవి, ఏవో సతీష్‌కుమార్, ఏఈవో శివకృష్ణ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా రమేశ్

కాటారం, అక్టోబర్ 13 : మండలంలోని చిదినెపల్లి గ్రామ బీఆర్ఎస్ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడిగా మంతెన రమేశ్‌ను నియమించినట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండగొర్ల వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం నియామక పత్రాన్ని అందజేశారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు రమేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

డీజే సౌండ్ బాక్సుల స్వాధీనం

కాటారం, అక్టోబర్ 13 : మండల కేంద్రంలో ఎన్నికల ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం శుక్రవారం డీజే సౌండ్ బాక్సులను స్వాధీనం చేసుకున్నది. మండల కేంద్రంలోని ఓ షాపులో సౌండ్ బాక్సులను అన్‌లోడ్ చేస్తుండగా ఎఫ్ఎస్‌టీ ఇన్‌చార్జి ఇరిగేషన్ డీఈఈ సత్యబాబు ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. కాగా 30 సౌండ్ బాక్సులు ఓ కంగన్ హాల్ వ్యాపారి పేరిట వచ్చినట్లు తెలుస్తోంది. వాటిని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌ఓ ప్రొబేషనరి ఎస్సై ప్రసాద్ తెలిపారు.

కళాశాలల్లో బతుకమ్మ సంబురాలు

ఏటూరునాగారం : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినులు

ఏటూరునాగారం, అక్టోబర్ 13 : మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. వేడుకలను ప్రిన్సిపాల్ జే చిన్న ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రవీందర్ రావు, అధ్యాపకులు ఘన్ సింగ్, యూ స్వామి, ఏవో ఎం ఉమారాణి, బీ రేణుక, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలను ప్రిన్సిపాల్ భగవద్గీత ప్రారంభించారు. కార్యక్రమంలో అధ్యాపకులు రాజేంద్ర ప్రసాద్, పవన్ రాజ్, అనిల్ కుమార్, వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, రాజు, ఉపేందర్, భిక్షం, రామకృష్ణ, కార్తీక్, విద్యార్థులు పాల్గొన్నారు.

గణపురంలో..

గణపురం : భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, అధ్యాపకులు ఆడి పాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ, అధ్యాపకులు రాజేశ్, రాజు, నాగపూరి ప్రవీణ్ కుమార్ గౌడ్, ఆనంద్, రవీందర్, మొగిళి, నరేశ్, సిబ్బంది శేఖర్, రంజిత్, సురేశ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హార్‌లో..

మల్హార్ : మండలంలో పలు పాఠశాలల్లో శుక్రవారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు తీరొక్క రంగు పూలతో బతుకమ్మలు పేర్చి ఉత్సాహంగా ఆడారు. విద్యార్థుల ఆట, పాట ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ మలహల్‌రావు, కరస్పాండెంట్ సంపత్‌రావు, విద్యార్థినులు, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు

కాటారం : మందులు అందిస్తున్న డాక్టర్

కాటారం, అక్టోబర్ 13 : మండలంలోని కాటారం, బొప్పారం గ్రామాల్లో శుక్రవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. గర్భిణులు ప్రభుత్వ వసతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే పరిసరాల పరిశుభ్రత బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రైడే తప్పకుండా పాటించాలనీ, ఇంట్లో నిల్వ నీటిని పారబోయాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు సుమన్, గీత, ఏఎన్ఎం శ్యామల, సుజాత, ఆశ కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

మహదేవపూర్ : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూరారం పల్లె దవాఖాన డాక్టర్ సముద్రాల విజయ్ కుమార్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కిష్టారావుపేటలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. అనంతరం గ్రామాల్లో వైద్య సిబ్బంది డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులు వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ మషూక్ అలీ, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఏఎన్ఎంలు లావణ్య, కనకదుర్గ, శైలజ, శ్రీదేవి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

టేకుమట్ల(చిట్యాల), అక్టోబర్13 : చిట్యాల మండల కేంద్రానికి చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు మూసాపురి రమేశ్ ఇటీవల ప్రమాదంలో మృతి చెందాడు. కాకతీయ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు కలిసి శుక్రవారం మృతుడి భార్య రమాదేవికి రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రాజ్‌మహ్మద్, ఉపాధ్యాయులు గుండా రమేశ్, శివరాజ్, సంపత్, పరమేశ్వరి, సునంద, తేజస్విని, శైలజ, రేణుక, రజిత, రమ్య పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న ఉపాధ్యాయులు

మహదేవపూర్‌లో..

మహదేవపూర్ : మండల కేంద్రంలో బెల్లకొండ సారయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఐలీ మారుతీ బాధితులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు చింతకింది రాజు పాల్గొన్నారు.

పరామర్శ

మహాముత్తారం : మండలంలోని బోర్లగూడెంలో దోమల లక్ష్మి ఇటీవల మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు జక్కు రాకేశ్ శుక్రవారం పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్వచర్ల రాజు, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు మార్క రామూగౌడ్, మండల యూత్ అధ్యక్షుడు జైపాల్‌నాయక్, కాటారం సబ్‌డివిజన్ ప్రధాన కార్యదర్శి జగన్‌నాయక్, మండల అధికార ప్రతినిధి బోడ బాలాజీ, ఎం రవి పాల్గొన్నారు.

కమలాపూర్ క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

వాహనాల తనిఖీ

కృష్ణకాలనీ, అక్టోబర్ 13 : జిల్లా కేంద్రంలోని కమలాపూర్ క్రాస్ వద్ద హైవేపై శుక్రవారం భూపాలపల్లి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానిత వ్యక్తులను ప్రశ్నించారు. వాహన ధ్రువ పత్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. సీఐ వెంట పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కృష్ణకాలనీ/కాటారం, అక్టోబర్ 13 : భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని భూపాలపల్లి, జంగేడు సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్‌ను నేడు (శనివారం) ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ విశ్వాస్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూపాలపల్లి, జంగేడు విద్యుత్ 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కాటారం 33 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ మేఘనాథ్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు కాటారం, ధన్వాడ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

PUBLIC NOTICE

Under the instructions of my client M/s. Shriram Finance Limited, **BHUPALPALLY Branch**. I issue the following notice to general public. My client intends to grant loan to **MOGILI ODHAMMA, W/O. BAKKAIAH,** Resident of Laxmareddypally, Karkapally, Bhupalpally, Jayashankar, by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes. Mortgages. Sale Agreements Court Attachments. Court Disputes ect., shall be informed to the address mentioned below in writing within 07 Days days from the date of this notice. Otherwise, later objections not bind my client in this regard.

SCHEDULE OF THE PROPERTY

జిల్లా రిజిస్ట్రారు కార్యాలయం వరంగల్, సబ్ రిజిస్ట్రారు కార్యాలయం ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని, మండల పరిషత్ మరియు మండలం గణపురం (ము), రెవెన్యూ గ్రామం కర్కపల్లి, గ్రామం మరియు గ్రామ పంచాయితీ లక్ష్మారెడ్డిపల్లి పరిధిలో ఉన్నటువంటి ఇంటి నెం. 4-122/2 లో గల ACC రేకుల ఇల్లు మరియు ఖాళీ స్థలం, మొత్తం విస్తీర్ణం: 495.555 చ.గ.లు, దీనికి సరియగు 414.28 చ.మీ.లు, కట్టుబడి విస్తీర్ణం: 341.25 చ.మీ.లు, హద్దులు: తూర్పు: మొగిలి అయిలయ్య గారి ఖాళీ స్థలం మరియు 10" దారి, పడమర: మొగిలి అయిలయ్య గారి ఖాళీ స్థలం, ఉత్తరము: గాదె రాజయ్య గారి ఇళ్లు, దక్షిణము: జక్కుల మల్లయ్య గారి ఖాళీ స్థలం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117